
అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 309 | గురువారం 11 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-












# ఏపీలో 12 జిల్లాల కలెక్టర్ల బదిలీ






## అనంత కలెక్టర్ ఆనంద్ కర్నూలు కలెక్టర్ డాక్టర్ సిరి బాపట్ల కలెక్టర్ డాక్టర్ వి వినోద్ కుమార్ ప్రకాశం జిల్లా కలెక్టర్గా రాజబాబు

## ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 11):**

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత 15 నెలల అనంతరం భారీగా జిల్లా కలెక్టర్లను బదిలీ చేసింది సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక కసరత్తు చేసి రాష్ట్రవ్యాప్తంగా ఐఏఎస్ ఐపీఎస్ అధికారుల బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నారు అందులో భాగంగా గతంలో సీనియర్ ఐఏఎస్ అధికారులను బదిలీ చేసిన ప్రభుత్వం ఈరోజు పెద్ద ఎత్తున జిల్లా కలెక్టర్లను బదిలీ చేసింది కలెక్టర్ల పనితీరు ఆధారంగా ఇంటలిజెన్స్ నివేదికను తెప్పించుకున్న ప్రభుత్వం కొంతమంది కలెక్టర్ను ఆ జిల్లాలు తప్పించి వేరే జిల్లాలకు కలెక్టర్లుగా నియమించింది ఈ వారంలోనే మరికొంతమంది సీనియర్ ఐఏఎస్ ఐపీఎస్ అధికారులు జిల్లాల ఎస్పీలను బదిలీ చేసేందుకు రంగం సిద్ధమైంది ఒకటి రెండు రోజుల్లో జిల్లాల ఎస్పీలు డిఐజీల బదిలీలు జరిగే అవకాశం ఉందిరాష్ట్ర వ్యాప్తంగా 12 జిల్లాల కలెక్టర్లను బదిలీ చేస్తూ ఏపీ ప్రభుత్వం గురువారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. అనంతపురం జిల్లా కలెక్టర్గా ఆనంద్, సత్యసాయి జిల్లాకు శ్యామ్ ప్రసాద్, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్గా ప్రభాకర్‌రెడ్డి, విజయనగరం కలెక్టర్గా రామసుందర్‌రెడ్డి నియమితులయ్యారు. అదేవిధంగా తూర్పుగోదావరి- కీర్తి చేకూరి, గుంటూరు- తమీమ్ అన్సారియా, పల్నాడు - కృతిక శుక్లా, బాపట్ల - వినోద్‌కుమార్, ప్రకాశం - రాజాబాబు, నెల్లూరు -హిమాంశు శుక్లా, అన్నమయ్య జిల్లా- నిషాంత్‌కుమార్, కర్నూలు జిల్లా కలెక్టర్ గా డాక్టర్ సిరి నియమితులయ్యారు.

# ఉదయించే సూరీడు సురవరం

## నమ్మిన సిద్ధాంత కోసం అలుపెరగని పోరాటం......

## ప్రజా సమస్యల పరిష్కారమే ఊపిరిగా ఉద్యమాలు....

## పార్టీలు వేరైనా నాయకులతో స్నేహ సంబంధాలు...

## అయన ఆశయాలకు పున రంకితం అవుదాం...

## సురవరం సంస్మరణ సభలో వివిధ పార్టీ నేతలు పిలుపు

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ



**అంకుశం ప్రతినిధివిజయవాడ: సెప్టెంబర్ 11**

ప్రజా సమస్యల పరిష్కారానికి అలుపెరగని పోరాటం చేసి, ప్రజల గుండెల్లో ఉదయించే సూరీడుగా భారత కమ్యూనిస్టు పార్టీ అగ్ర నాయకుడు సురవరం సుధాకరరెడ్డి చిరస్థాయిగా నిలిచిపోయారని వివిధ రాజకీయ పార్టీల నేతలు కొనియాడారు. ఆనారోగ్య కారణంగా ఇటీవల మరణించిన సురవరం సుధాకర్‌రెడ్డిని స్మరించుకుంటూ భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో సంసర్మణ సభ విజయవాడలోని దాసరిభనవ్‌లో గురువారం ఘనంగా జరిగింది. ఈ సభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ అధ్యక్షత వహించారు. - మిగతా2లో

# సూపర్ సిక్స్ సూపర్ హిట్.. సభ సక్సెస్

## మూడు పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు

## రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు

## సుపరిపాలనే ధ్యేయం.. 2029ఎన్నికలే లక్ష్యంగా పని చేస్తాం

## వైసీపీ విషప్రచారాన్ని ప్రజలు నమ్మరు.. జగన్ ని అసలే నమ్మరు

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11**

కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాల తరహాలోనే అనంతపురం నిర్వహించిన సభ కూడా సూపర్ హిట్ అయ్యిందని.. టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు అన్నారు. బుధవారం అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ సభ విజయవంతమైన నేపథ్యంలో హెూటల్ మాసినేని గ్రాండ్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు, టిడిపి అధ్యక్షులు, కూటమి నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీలు - మిగతా2లో




# 38,457 చెరువులను నీటితో నింపాలి

## భూగర్భ జలాల నమోదుకు కొత్త సెన్సార్లు

## ఈ ఏడాది వర్షాలు తగ్గినా నీటి సమస్య రానివ్వలేదు

## ప్రాధాన్యం తో శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు

## జలవనరుల శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబర్ 11):**

రాష్ట్రంలోని ఏ ప్రాంతంలోనూ నీటి ఎద్దడి అనేది తలెత్తకూడదని... అన్ని కాలాల్లోనూ జల వనరులు సమద్ధిగా లభించేలా పూర్తిస్థాయిలో చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. ఒక ఏడాది వర్షాలు సరిగ్గా లేకపోయినా, ఎగువ రాష్ట్రాల నుంచి వరద జలాలు రాకున్నా ఎలాంటి ఇబ్బంది రాకుండా నీటి నిర్వహణ చేపట్టాలని స్పష్టం చేశారు. గతేడాది ఇదే సమయంతో పోల్చుకుంటే ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదైందని, అయినప్పటికీ ఎక్కడా నీటి సమ్యస్య ఉత్పన్నం కానివ్వలేదని సీఎం అన్నారు. ఇది కేవలం సమర్ధ నీటి నిర్వహణతోనే సాధ్యమైందని చెప్పారు. రాష్ట్రంలో ప్రస్తుత జలాశయాల నిల్వలు, నీటి నిర్వహణ, ప్రాజెక్టుల పురోగతి, భూగర్భజలాలు...తదితర అంశాలపై గురువారం ముఖ్యమంత్రి తన క్యాంపు కార్యాలయంలో జలవనరుల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో మేజర్, మీడియం, - మిగతా2లో

# ఒక్క పింఛన్ కూడా తొలగించలేదు

## ప్రతిపక్ష పార్టీ నేతల ఆరోపణలో నిజం లేదు

## 'అనంత'లో సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభ విజయవంతంతో అక్కసుతో విమర్శలు

## సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి

**(అంకుశం ప్రతినిధి, అమరావతి, సెప్టెంబరు 11):**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్క పింఛన్ కూడా తొలగించలేదని సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో కూటమి ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను అన్నింటినీ అధికారంలోకి వచ్చిన 16 మాసాల కాల వ్యవధిలోనే సూపర్ హిట్ గా కూటమి ప్రభుత్వం అమలు చేయడం జరిగిందని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గహ నిర్మాణ శాఖామాత్యులు కొలుసు పార్థసారధి పేర్కొన్నారు. బుధవారం అనంతపురంలో నిర్వహించిన "సూపర్ సిక్స్ %-% సూపర్ హిట్" సభ విజయవంతం అవ్వడమే కాకుండా సభా ప్రాంగణాన్ని - మిగతా2లో



# ఉదయించే సూరీడు సురవరం

-మొదటిపేజీ తరువాయి

అనంతరం కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు, వైసీపీ శాసనమండలి ప్రతిపక్ష నాయకుడు బొత్స సత్యనారాయణ, టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్, సీపీయం మాజీ రాష్ట్ర కార్యదర్శి మధు తదితర నాయకులు సురవరం సుధాకర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తొలుత ప్రజా నాట్యమండలి కళాకారులు ఆలపించిన తెలుగు నేలపై...వెలచిన సురవరమా...మరణమైన జననం గల మానవత సురవరమా అనే పాట వింటున్న వీక్షకుల గుండెలు బరువెక్కాయి. ఈ సందర్భంగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యలపై పోరాడి అజాతశత్రువుగా సురవరం సుధాకర్‌రెడ్డి నిలిచిపోయారని స్పష్టం చేశారు. తెలంగాణాలో జన్మించిన ఇరు రాష్ట్రాల ప్రజలతో చెరగని అనుబంధాన్ని కలిగియున్న ఏకైక నాయకుడన్నారు. కమ్యూనిజం సిద్దాంతాల ఆశయ సాధన కోసం పనిచేసిన కుటుంబ నేపధ్యం నుండి వచ్చిన సురవరం విద్యార్ధి దశ నుంచే ప్రజా ఉద్యమాలలో చురుకుగా పాల్గొని తనదైన ముద్ర వేసుకున్నారని అన్నారు. పార్టీ కోసం పనిచేస్తున్న నాయకులు మరింత ఉన్నతంగా ఎదగాలని ఆ దిశగా కృషి చేసేవారని తెలిపారు.తాను పార్టీ జిల్లా కార్యదర్శిగాను, రైతు సంఘం రాష్ట్ర నాయకుడిగాను, పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా ఎదగడానికి సురవరం ప్రోత్సహం ఎంతో ఉందన్నారు. నిబద్ధతతో, వ్యక్తిత్వంతో రాజకీయాలు చేయడంతో పార్టీలకు అతీతంగా అన్ని పార్టీలకు చెందిన నాయకులు, చివరికి బీజేపీకి చెందిన నాయకులు కూడా హైదరాబాద్‌లో జరిగిన సంస్మరణ సభలో పాల్గొని ఆయన సేవలను కొనియాడారని గుర్తు చేశారు. అంతేకాకుండా ప్రజలు పక్షంగా పోరాడిన సురవరం సుధాకర్‌రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం అరుదైన గౌరవం ఇచ్చి ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు జరిపించిందన్నారు. కార్మిక సేవలు ఉన్నంత వరకు స్థిరస్థాయిగా ప్రజల్లో ఎల్లప్పుడు గుర్తుంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు మాట్లాడుతూ 60సంవత్సరాల సుదీర్ఘ రాజకీయ జీవితంలో నిబద్ధతతో అదే సిద్ధాంతాన్ని నమ్ముకుని చివరి వరకు కొనసాగిన నాయకుడు సురవరం అన్నారు. పార్టీ , నాయకుల పరంగా ఎన్నో అవమానాలు, కష్టాలు వచ్చిన చెరగని చిరునవ్వుతో ముందుగు సాగేవారని తెలిపారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మంచి సత్ససబంధాలు ఉన్నాయని, బషీర్‌బాగ్ విద్యుత్ ఉద్యమంలో ప్రాణాలు సహితం లెక్కచేయకుండా ఉద్యమించారని గుర్తు చేశారు. ఆ ఉద్యమంలో పోలీసుల కాల్పుల్లో కార్యకర్తలు మరణానికి కారణం సురవరమని అప్పటి ప్రభుత్వం కేసు నమోదు చేసిందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అసెంబ్లీలో తీర్మానం చేసి రాజశేఖర్‌రెడ్డి రద్దు చేయించారని తెలిపారు. సమస్యలపై ఎవరైనా వినతిపత్రాలు తీసుకువస్తే పరిశీలించి నిర్ణయం తీసుకునేవారని, సురవరం తీసుకువచ్చిన వినపత్రాలను పరిశీలించుకుండా సమస్య పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకునేవారని తెలిపారు. ఆయన లెవనెత్తే సమస్యలు ప్రజల మేలు కొరకేనని వాటిని పరిశీలించవలిసిన అవసరం లేదని రాజశేఖర్‌రెడ్డి అనేవారని గుర్తు చేశారు. యుపీఏ




ప్రభుత్వంలో భాగస్వామిగా ఉన్నప్పుడు పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్‌గా వ్యహారిస్తూ కార్మిక, కర్షకులకు చెందిన అంశాలపై దృష్టి సారించి హక్కులు సాధనకు కారణమైయ్యారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను వ్యతిరేస్తూ సీపీఐ విశాలాంధ్ర కోసం గట్టిగా నిలబడిరదని, దీంతో సువరం పోరాడారని తెలిపారు. విభజన అనంతరం యూపీఎ మహాసభ గుంటూరులో ఏర్పాటు చేసినప్పుడు సమైక్యాంధ్ర కోసం ప్రజలు ఆకట్టుకునే విధంగా అద్భుతంగా ప్రసంగించారని తెలిపారు. ఒక ఉద్యమ ధీరుడు ఆయాలను భావితరాలకు అందించాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వైసీపీ శాసనమండలి పక్షనేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ సీపీఐ నాయకత్వంతో తనకు అనుబంధం ఉందని, నమ్మిన సిద్ధాంతం కోసం చివరి వరకు పోరాడిన సురవరం గొప్ప నాయకుడని కొనియాడారు. ఆయన ఆశయాలు సమాజానికి ఎంతో అవసరం అన్నారు. చిన్న చిన్ని భిన్నప్రాయాలు ఉన్న ఉభయ కమ్యూనిస్టు పార్టీల సిద్ధాంతాలు నేటి సమాజానికి అందించాలని పిలుపునిచ్చారు. టీడీపీ పోలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్ధన్ మాట్లాడుతూ విద్యార్ధి దశ నుండి చివరకు పార్టీ కోసం పనిచేశారని తెలిపారు. జిల్లా స్థాయి నుంచి దేశ స్థాయి వరకు అగ్ర నాయకుడుగా ఎదిగి ప్రజలు పక్షంగా ఉద్యమాలు చేశారని తెలిపారు. చనిపోయిన తరువాత ప్రజల మనస్సుల్లో ఉన్నవాడే నిజమైన నాయకుడని ఆ కొవకు చెందినవారే సురవరం అని తెలిపారు. ఎన్టీఆర్‌తో అనుంబధం ఉందని ఎన్టీఆర్ జివిత చరిత్ర పుస్తకం వ్రాసే క్రమంలో ఆయను కలవడం జరిగిందని ఎంతో అనారోగ్యంగా ఉన్నా అందరికంటే ముందే తొలిపలుకులు వ్రాశారని తెలిపారు. పార్టీ ఆశయాలు కోసం చివరి వరకు పోరాడటమే కాకుండా చనిపోయిన తరువాత కూడా 4.50ఎకరాలు తన సతీమణి, కుమారులు పేదప్రజలకు పంపిణీ చేయడం సిద్ధాంతాల గాలి కొనసాగుతోందని చెప్పారు.

సీపీఎం రాష్ట్ర కార్యదర్శి మధు మాట్లాడుతూ పార్టీలు వేరైన సురవరంతో ఉన్న అనుబంధం విలువైనదని, నేటి సభకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు హాజరవడం అందుకు నిదర్శనం అన్నారు. కమ్యూనిస్టు పార్టీకి ఈ స్థాయి గుర్తింపు రావడానికి సురవరం కృషే కారణమని, నిరుపేదలు, దళితులు, బలహీనవార్గల పక్షంగా ఆయన నిలిచారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ విధానాలతో నేడు మానవత విలువలు నశించిపోతున్నాయని, మతోన్మాదం, ఆర్‌ఎస్‌ఎస్ భావజాలాన్ని ప్రజలపై మోపి పాలిస్తున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వాన్ని నడిపించేది ఆర్‌ఎస్‌ఎస్ అని, ప్రధాని మోదీ కేవలం బొమ్మ మాత్రమేనని తెలిపారు. స్వాతంత్ర్య ఉదమ్యానికి శ్రీకారం చుట్టిందే కమ్యూనిస్టులని, ఎన్నో జమిందారు ఉద్యమాలు చేపట్టి దేశానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఎంతోమంది పార్టీ నాయకులు, కార్యకర్తలు బ్రిటీషు పాలనలో జైలుకు పంపడం జరిగిందన్నారు. మతోన్మాదం దేశానికి ఎంతో ప్రమాదమని బీజేపీ పాలనలో రాష్ట్రంలో 250 హిందు సంస్ధలు పుట్టుకోచ్చాయని, దీనిపై ప్రతిఒక్కరిలో చర్చ జరగాలని పిలుపునిచ్చారు.

ఈ సభలో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు రావుల వెంకయ్య, అక్కినేని వనజ, రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే మస్తాన్ వలీ, వైసీపీ నాయకులు గౌతంరెడ్డి, సీపీఐ న్యూ డెమోక్రీ నాయకులు ప్రసాద్, సీపీఐ (ఎంఎల్ ) నాయకులు, జనచైతన్య వేదిక వ్యవస్థాపకులు లక్ష్మాణరెడ్డి తదితరులు ప్రసగించారు. సీపీఐ ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి దోనేపూడి శంకర్ వందన సమర్పణ చేశారు. అనంతరం పలు విప్లవ గేయాలతో ఓ బాలిక చేసిన నృత్యం వీక్షకులలో పోరాట స్ఫూర్తిని రగిలించింది.

ఈ కార్యక్రమంలో విశాలాంధ్ర విజ్ఞాన సమితి జనరల్ మేనేజర్ హరినాథ్‌రెడ్డి, ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య నాయకులు పి దుర్గాభవానీ, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షుడు నరహరశెట్టి నరసింహారావు తదితర నాయకులతో పాటు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

%-%ప్రజా సమస్యల పరిష్కారాం కోసం పరితపించేవారు.

- సురవరం సుధాకర్‌రెడ్డి సతిమణి విజయలక్ష్మి

తన రాజకీయ జీవిత ప్రస్తానంలో నిబద్ధతతో ప్రజా సమస్యల పరిష్కారాం కోసం పరితపించేవారని సురవరం సుధాకర్‌రెడ్డి సతీమణి విజయలక్ష్మీ తెలిపారు. ఆ విధంగా జిల్లా స్థాయి నుంచి దేశ స్థాయి రాజకీయాలలో తనదైన ముద్ర వేసుకున్నారని తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన విద్యుత్ ఉద్యమంలో కీలకంగా వ్యవహారించి అన్ని పార్టీలను ఐక్యం చేసి విద్యుత్ ఫలాలు ప్రజలకు అందడానికి పోరాటం చేశారని తెలిపారు. పార్టీ ఆశయాలు, ప్రజల పట్ల నిబద్ధతతో పోరాటాలు స్ఫూర్తిగా నిలిపిన ఆయన ఆశయాలను అందిపుచ్చుకుని యువతకు పోరాటాల విద్య పట్ల ఆసక్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు.

%-%సురవరం ఉద్యమ పాఠశాలకు కోటి విరాళం..

%-%విశ్రాంత ప్రొఫెసర్ నరసింహారావు దంపతులు ప్రకటన

నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడి 55సంవత్సరాలు రాజకీయ ప్రస్తానంతో ప్రజల పక్షంగా పోరాడిన యోధుడు, గొప్ప నాయకుడు సురవరం అని విశ్రాంత ప్రొఫెసర్ నరసింహారావు అన్నారు. ఉన్నతమైన వ్యక్తిత్వంతో సామాన్యమైన జీవితాన్ని గడిపారని గుర్తు చేశారు. దేశంలో మారుతున్న రాజకీయాలు పరిస్థితులు గందరగోళంగా మారాయని, నాటి ఉద్యమ పోరాట స్ఫూర్తి లేకపోవడం దురదృష్టకరమన్నారు. సురవరం సుధాకర్‌రెడ్డి పోరాట స్ఫూర్తితో ఉద్యమ పాఠశాలను నెలకొల్పేందుకు , అందుకు కావాల్సిన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. తొలుత కోటి రూపాయిలు విరాళాంగా ఇస్తున్నానని ఈ సభలో ప్రకటించారు. ఈ సందర్భంగా పలువురు పార్టీ నాయకులు అభినందనలు తెలియజేశారు


# సూపర్ సిక్స్ సూపర్ హిట్.. సభ సక్సెస్

-మొదటిపేజీ తరువాయి

బికే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలువ శ్రీనివాసులు, దగ్గుబాటి ప్రసాద్ ఎమ్మెల్యేలు గోరంట్ల బుచ్చయ్య చౌదరి, అమిలినేని సురేంద్రబాబు, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, పల్లె సింధూర రెడ్డి, ఉమ్మడి జిల్లా టీడీపీ అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, వడ్డే అంజనప్ప, ఎడిసిసి చైర్మన్ ముంటిమడుగు కేశవ్ రెడ్డి, టిడిపి నాయకులు ఆలం నరసానాయుడు, శ్రీధర్ చౌదరి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కొనకొండ్ల రాజేష్, టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులుమాట్లాడుతూ తాము ఊహించిన దానికన్నా సభ ఇంకా గ్రాండ్ సక్సెస్ అయిందన్నారు. తాము 2లక్షల వరకు జనం అంచనా వేశామని.. కానీ 3లక్షలకు పైగా జనం వచ్చారన్నారు. ఇంతలా జనం తరలి రావడం వెనుక టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల నాయకుల కృషి ఉందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలయ్యాయి కాబట్టి ప్రజలు కూడా భారీ స్థాయిలో తరలివచ్చారన్నారు. ప్రజల్లో తమ ప్రభుత్వం పై విశ్వాసం పెరిగిందని.. అందుకే జనం వస్తున్నారన్నారు. సాధారణంగా ఒక పార్టీ ఏదైనా హామీలు ఇచ్చి అధికారంలోకి వస్తే.. ఐదేళ్లలో నెరవేర్చడం చూస్తుంటాం.. కానీ మా కూటమి ప్రభుత్వం మాత్రం తొలి ఏడాదిలోనే ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చి ప్రజల ముందుకొచ్చామన్నారు. ప్రజలిస్తున్న సహకారంతో భవిష్యత్తు వైపు ధైర్యంగా అడుగులు వేస్తున్నామని.. 2029 ఎన్నికలే లక్ష్యంగా ముందుకు సాగుతామని పల్లా శ్రీనివాసరావు కాల్వ శ్రీనివాసులు అన్నారు. ప్రజలు మమ్మల్ని ఇంతలా ఆదరిస్తుంటే.. వైసీపీ నాయకులు మాత్రం.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని బెదిరించి ఈ సభకు తాము తీసుకొచ్చామని విష ప్రచారం చేస్తున్నారన్నారు. బెదిరించి వందమందిని తీసుకురావచ్చు కానీ లక్షలాది మంది ప్రజలు ఎలా వస్తారని ప్రభుత్వ విప్పు కాల్వ శ్రీనివాసులు ప్రశ్నించారు. ఈ సభను దిగ్విజయం చేసిన మూడు పార్టీల నాయకులకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. జగన్ అధికారంలో ఉండగా ఒక్కసారైనా ప్రజల్లోకి వచ్చారా.. అని నిలదీశారు. ప్యాలెస్‌లో ఉంటూ ఫేక్ ప్రచారాలు చేశారన్నారు. ఇప్పుడు కూడా అమరావతి, విశాఖపట్నం స్టీల్ ప్లాంట్, రైతుల విషయాల్లో అసత్యాలు ప్రచారం చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జనం మధ్య ఉండే నాయకుడని... ఈ ప్రచారాన్ని ఎవరూ నమ్మరని పల్లా శ్రీనివాసవరావు కాలువ శ్రీనివాసులు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రాయల్ మురళి, మాజీ మేయర్ స్వరూప, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గాజుల ఆదెన్న, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, జనసేన నాయకులు అంకె ఈశ్వరయ్య కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి-ఏపి విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 11:** ప్రభుత్వం దీర్ఘకాలంగా పరిష్కరించకుండా ఉన్న తమ డిమాండ్లను తక్షణమే నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ విలేజ్ వార్డ్ సెక్రటేరియట్ ఉద్యోగుల సంఘం (APGVA) డిమాండ్ చేసింది. ఈ మేరకు తూర్పు గోదావరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం బికవోలు, అనపర్తి మండలాల్లోని మండల అభివృద్ధి అధికారులకు (MPDOs) వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా APGVA అనపర్తి తాలూకా శాఖ ఉపాధ్యక్షుడు తాడి రామగుర్రెడ్డి మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వివరించారు. పని భారంపై ఆందోళన: ఇంటింటి సర్వేలు, ఇతర అదనపు పనుల పేరుతో సచివాలయ ఉద్యోగులను వారి ప్రధాన విధుల నుండి పక్కకు మళ్లిస్తున్నారని, ఇది ఉద్యోగుల్లో ఆందోళన కలిగిస్తోందని తాడి రామగుర్రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలకు సేవ చేయడానికి తాము సిద్ధంగా ఉన్నప్పటికీ, అసాధారణమైన పని ఒత్తిడిని



ఎదుర్కొంటున్నామని ఆయన అన్నారు. ఇన్‌క్రిమెంట్లు, హెూదాల్లో ఇతర ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే సచివాలయ ఉద్యోగులకు కూడా సకాలంలో ఇన్‌క్రిమెంట్లు ఇవ్వాలని, జూనియర్ అసిస్టెంట్‌కు సమానమైన హెూదాను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. పనివేళలు, సెలవులు ఉద్యోగాల్లో 10 గంటల పనివేళల నిబంధన అమలు చేయకపోవడం, సెలవు రోజుల్లో కూడా బలవంతంగా పనిచేయమని ఒత్తిడి చేయడం రాజ్యాంగ విరుద్ధమని డాక్టర్ తాడి రామగుర్రెడ్డి పేర్కొన్నారు. ఈ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తమ సంఘం రాష్ట్రస్థాయిలో ఇప్పటికే ప్రభుత్వాన్ని కోరిందని, రాష్ట్ర సంఘం ఇచ్చిన పిలుపు మేరకు మండలస్థాయి అధికారులకు కూడా తెలియజేస్తున్నామని ఆయన వెల్లడించారు. తమ సమస్యలు పరిష్కారం కాని పక్షంలో రాష్ట్ర సంఘం తీసుకునే నిర్ణయం ప్రకారం ఆందోళన కార్యక్రమాలకు దిగక తప్పదని తాడి రామగుర్రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బికవోలు, అనపర్తి మండలాలకు చెందిన సచివాలయ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. దీనిపై స్పందించిన మండల అధికారులు, ఉద్యోగుల ఆందోళనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు.

## 38,457 చెరువులను నీటితో నింపాలి

-మొదటిపేజీ తరువాయి

మైనర్ ప్రాజెక్టుల్లో మొత్తం 1,313 టీఎంసీల నీటిని నిల్వ చేసేందుకు వీలుండగా ఇప్పటివరకు 1,031 టీఎంసీల నీటిని నిల్వ చేయగలిగామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. రాష్ట్రంలోని భారీ, మధ్య, చిన్న తరహా ప్రాజెక్టుల్లో 79 శాతం నీరు నిల్వ ఉందని అన్నారు. సెప్టెంబర్ మొదటివారానికే ఈ స్థాయికి నిండాయని వివరించారు. ఇందులో శ్రీశైలం సహా మేజర్ ప్రాజెక్టుల్లో 89 శాతం మేర, మీడియం జలాశయాలు 57 శాతం, మైనర్ ప్రాజెక్టుల్లో 39 శాతం మేర నీటి నిల్వలు ఉన్నాయని వెల్లడించారు. సోమశిల, కండలేరు, బ్రహ్మంసాగర్ నింపే విషయంలో సమస్యలను పరిష్కరించాలని సీఎం అన్నారు. రాష్ట్రంలో 38,457 చెరువులకు గాను...32,642 చెరువులను ఇంకా పూర్తిగా నింపాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పరిధిలోని 497 చెరువులకు గాను 51 చెరువులు పూర్తిగా నిండాయని అధికారులు తెలిపారు. అన్ని చెరువులు వీలైనంత త్వరగా నింపగలిగితే హెచ్‌ఎన్‌ఎస్‌ఎస్ పరిధిలోని 89,117 ఎకరాలకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. అలాగే రూ.6,518 కోట్ల వ్యయమయ్యే ప్రాధాన్య ప్రాజెక్టులను సత్వరం పూర్తి చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనిద్వారా 2,81,139 ఎకరాలకు కొత్తగా సాగునీరు ఇవ్వడంతో పాటు, 3,38,326 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం సాధ్యపడుతుందన్నారు. పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు, బొడ్డేపల్లి రాజగోపాల రావు వంశధార ప్రాజెక్ట్, సర్దార్ గౌతు లచ్చన్న తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్, తారకరామ తీర్థ సాగరం రిజర్వాయర్ ప్రాజెక్ట్, గాలేరు నగరి సుజల స్రవంతి పనుల పురోగతిపైనా ముఖ్యమంత్రి సమీక్షించారు. గాలేరు నగరి సుజల స్రవంతి 108 కి.మీ. మేర పూర్తి చేసి కడప వరకు నీటిని తీసుకువెళ్లేలా, పనులు నిలిచిన చోట్ల మళ్లీ టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన చేపట్టాలన్నారు. రూ.1,686 కోట్లతో చేపట్టిన శ్రీశైలం డ్యామ్ రక్షణ పనులు, ఎస్కేప్ చానల్ పనులు శరవేగంగా పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. ఈ పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలనీ సూచించారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి రూ. 2 వేల కోట్లు ఖర్చు రెండేళ్లలో ఖర్చు చేసి పనులు పూర్తి చేస్తాం. ఈ సమీక్షా సమావేశంలో జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో పాటు, జలవనరుల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## ఒక్క పింఛన్ కూడా తొలగించలేదు

-మొదటిపేజీ తరువాయి

దాటిపోయి దాదాపు 12 కి.మి. వరకు ప్రజలు బారులు తీరి నిల్చుండిపోవడమే ఇందుకు నిదర్శనమన్నారు. అత్యల్ప కావలవ్యవధిలోనే తమ కూటమి ప్రభుత్వం మోగించే విజయదుందుభిని తట్టుకోలేక ప్రధాన ప్రతిపక్ష నాయకులు అక్కస్సుతో చేసే విమర్శలలో ఏమాత్రం నిజం లేదని ఆయన తెలిపారు. గురువారం రాష్ట్ర సచివాలయం ప్రచార విభాగంలో మంత్రి పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఉన్న వయస్సును, అనుభవాన్ని గౌరవించకపోగా, వారిపై శాపనార్థాలు పెట్టే విధంగా ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడటం వారి దిగజారుడుతనానికి నిదర్శనమన్నారు. ఇచ్చిన ఏ ఒక్క హామీని గత ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు పర్చకపోగా, అన్ని వ్యవస్థలను చిన్నాభిన్నం చేయడమే కాకుండా రాష్ట్రం అప్పుల ఊబిలో దింపడం జరిగిందన్నారు. అయితే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి గత ప్రభుత్వం చేసిన తప్పిదాలను సరిదిద్దడంలోనే నాలుగైదు మాసాలు గడిచిపోయాయని, మిగిలిన ఏడాది కాలంలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అన్నింటినీ విజయవంతంగా అమలు చేయడం జరిగిందన్నారు. తమ ప్రభుత్వం ఏ ఒక్క పింఛన్ ను తొలగించలేదని, గతంలో ఉన్న పింఛన్లనే కొనసాగించిందన్నారు. పింఛన్ల రూపేణా గత ప్రభుత్వం మాసానికి రూ.1400 కోట్లు వెచ్చిస్తే తమ ప్రభుత్వం రూ.2,746 కోట్లను వెచ్చిస్తున్నట్లు తెలిపారు. పింఛన్లు పొందుతూ భర్తను కోల్పోయిన వితంతువులకు వితంతు పింఛన్లు తమ ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు.

## జాతీయ స్థాయిలో ఫ్లోర్ బాల్ పోటీలలో ప్రతిభ ఘనపరిచిన మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినిలు.



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11:** 19 వ నేషనల్ ఫ్లోర్ బాల్ ఛాంపియన్షిప్ 2025-26 శ్రీ సత్య సాయి జిల్లా తరపున జాతీయ స్థాయిలో విజయం సాధించినట్లు హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఫిజికల్ డైరెక్టర్ కళ్యాణదుర్గం లక్ష్మీనారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అండర్ -14 విభాగంలో 14 మంది జాతీయ సాయి పోటీలలో పాల్గొనగా అందులో వ 12 మంది అంతర్జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం జరిగిందని తెలిపారు. ఈ 12 మంది విద్యార్థినీలలో 8వ తరగతిలో హేజస్విని, అప్నా అంజన్, రోహిణి, సాయి గీతిక, హేమశ్రీ, జాహ్నవి, కాగా 9వ తరగతిలో తేజశ్రీ, నందిని, ఉషశ్రీ, శ్రీదేవి, ఈశ్వరి, గౌతమి, ఎంపిక కావడం జరిగింది అన్నారు. ఆగస్టునెలలో నరసరావుపేట లో 15 మంది ఫ్లోర్ బాల్ పోటీలలో పాల్గొని రాష్ట్రస్థాయికి ఏపిక కావడం జరిగిందన్నారు. అనంతరం బిఎస్సార్ బాలుర ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మేరీ వర కుమారి, బాలికల ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి పట్టణంలో విజయోత్సవాలను డప్పు వాయిద్యాలు నడుమ ర్యాలీగా నిర్వహించారు. అంతర్జాతీయ స్థాయి కి ఎంపికైన 12 మంది సెప్టెంబర్ నాలుగవ వారము లేదా అక్టోబర్ మొదటి వారములలో సింగపూర్ లో నిర్వహించబడే పోటీలలో పాల్గొంటారని తెలిపారు. అనంతరం ఫ్లోర్ బాల్ పోటీలలో ఎంపికైన 12 మంది విద్యార్థినీలను బాలికల హెడ్మాస్టర్ జ్యోతిలక్ష్మి, బాలుర హెడ్మాస్టర్ మేరీ వర కుమారి, కళ్యాణదుర్గం పిఈటి లక్ష్మీనారాయణ, పాఠశాల కమిటీ చైర్మన్ బాబావలి, వార్డు కౌన్సిలర్ వెంకట్రాముడు, బీరే కేశవ, బీరే ఎర్రి స్వామి,ఫిజికల్ డైరెక్టర్ ఎన్. లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు ప్రకాష్, సురేష్, శ్రీనివాసులు, రవీంద్రారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి తదితర ఉపాధ్యాయులు, బోధ నేతర బృందం, పాఠశాల కమిటీ చైర్మన్, సభ్యులు కలిసి అభినందన శుభాకాంక్షలు తెలియజేశారు.

## రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్

ఈ20 బ్లెండింగ్ పెట్రోల్‌కు వ్యతిరేకంగా తనను రాజకీయంగా లక్ష్యం చేసుకునేందుకు సోషల్ మీడియాలో పెయిడ్ క్యాంపెయిన్ నడుస్తుందని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆరోపించారు. ఆటోమొబైల్ తయారీదారుల సంఘం వార్షిక సమావేశంలో కేంద్రమంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈ20 బ్లెండింగ్ పెట్రోల్ విమర్శలపై నితిన్ గడ్కరీ ఎదురుదాడి చేశారు. పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై అడిగిన పలు ప్రశ్నలకు ఆయన సమాధానం ఇచ్చారు. ఆటోమొబైల్ తయారీదారులు, ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా వంటి సంస్థలు పెట్రోల్‌లో ఇథనాల్ బ్లెండింగ్‌పై తమ పరిశోధనలను పంచుకున్నాయని గడ్కరీ తెలిపారు. 'మీ పరిశ్రమ పనిచేసే విధానం తరహాలోనే రాజకీయాలు కూడా పనిచేస్తాయి. సోషల్ మీడియా పెయిడ్ క్యాంపెయిన్ జరుగుతోంది. ఇది నన్ను రాజకీయంగా లక్ష్యంగా చేసుకునేందుకే. దాంట్లో ఎలాంటి వాస్తవం లేదు. ప్రతీది స్పష్టంగా ఉంది. ఇథనాల్ మిశ్రమం అనేది దిగుమతికి ప్రత్యామ్నాయం. కాలుష్య రహితమైంది. స్వదేశీ' అని గడ్కరీ తెలిపారు. భారత్ శిలాజ ఇంధనాల దిగుమతిపై భారీ మొత్తాన్ని ఖర్చు చేస్తుందని గడ్కరీ తెలిపారు. శిలాజ ఇంధన

# మెడికల్ కాలేజీలు నిర్మించడం జగన్ కు ఇష్టం లేదు..

- ఎన్ని హెచ్చరికలు చేసినా మెడికల్ కాలేజీలను నిర్మించి తీరుతాం
- పునాదుల దశలో ఉన్న పెనుకొండ మెడికల్ కాలేజీని చూపిస్తూ మంత్రి సెటైరు
- 'సూపర్ సిక్స్-సూపర్ హిట్' మెగా హిట్ : మంత్రి సవిత





**అంకుశం ప్రతినిధి పెనుకొండ/సెప్టెంబర్ 11:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలోలి పీపీపీ మోడల్ ద్వారా కూటమి ప్రభుత్వం నిర్మించతలపెట్టిన 10 మెడికల్ కాలేజీల టెండర్లలో పాల్గొనొద్దంటూ జగన్ హెచ్చరికలు చేయడం రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నీ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడే వారెవరూ లేరు... బావిలో ఎవరి పడి చావాలో ఇప్పటికే ప్రజలు స్పష్టమైన తీర్పు చెప్పారు' అంటూ జగన్ ను మంత్రి సవిత ఎద్దేవా చేశారు. తన నీలి మీడియాలో 17 మెడికల్ కాలేజీ నిర్మించానని ఆహా... ఓహో.. అని జగన్ రాయించుకోవడం చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని దెప్పి పొడిచారు. అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్-సూపర్ హిట్ విజయోజత్సవ సభ మెగా హిట్ అయ్యిందని, ఇది చూసి ఓర్వలేక జగన్ విషం కక్కుతున్నాడని విమర్శించారు. పెనుకొండలో పునాదుల దశలోనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీని కూటమి నాయకులతో కలిసి మంత్రి సవిత గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. 2021 లో 17 మెడికల్ కాలేజీలను నిర్మిస్తున్నానంటూ ఆనాడు జగన్ రెడ్డి ఆర్భాటంగా గాల్లో వచ్చి శంకుస్థాపన చేశారన్నారు. రెండేళ్లలో పూర్తి చేస్తామని డబ్బా కొట్టారన్నారు. ఆయన పదవీ కాలం పూర్తయినా ఏ ఒక్క మెడికల్ కాలేజీని కూడా పూర్తిస్థాయిలో నిర్మించలేదని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం, నాబార్డు నిధులతో మాత్రమే విజయనగరం, నంద్యాల, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం మెడికల్ కాలేజీలను అసంపూర్తి నిర్మించి, ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించేశాడని మండిపడ్డారు. పార్వతీపురం మెడికల్ కాలేజీ నిర్మాణానికి కనీసం టెండర్ కూడా పిలవలేదన్నారు. మెడికల్ కాలేజీలు మాత్రమే కాకుండా బీసీ భవనాలు, బీసీ హస్టళ్లు, ఎంజేపీ స్కూళ్లు, ఇతర భవనాలను సైతం నిధులున్నా కూడా పూర్తి చేయలేదన్నారు. టీడీపీకి మంచి పేరు వస్తుందనే అసూయతో ఆ భవనాలను పట్టించుకోలేదన్నారు. ప్రజాధనంతో నిర్మించిన ప్రజా వేదికను కూల్చడం జగన్ కు తెలుసని, భవన నిర్మాణాలు మాత్రం చేతకాదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

**గతంలోనూ జగన్ అవాకులు చవాకులు**

ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని 10 మెడికల్ కాలేజీలను పీపీపీ మోడల్ ద్వారా నిర్మించాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయించారని మంత్రి సవిత వెల్లడించారు. ఈ నిర్ణయంపై జగన్ విషం కక్కుతున్నారని ఆమె మండిపడ్డారు. ప్రజారోగ్యం మెరుగుపడడం జగన్ కు ఇష్టంలేదన్నారు. అందుకే, మెడికల్ కాలేజీల నిర్మాణానికి టెండర్లు వేస్తే, తమ ప్రభుత్వం వస్తే రద్దు చేస్తానని హెచ్చరికలు దిగుతున్నాడని అన్నారు. పోలీసులను, ఉద్యోగులను బెదిరించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు. జగన్ బెదిరింపులకు రాష్ట్రంలో భయపడేవారేవరూ లేరన్నారు. కియా పరిశ్రమ నిర్మాణం సమయంలోనూ జగన్ ఇటువంటి అవాకులు చవాకులు పేలాడని అన్నారు. కియా పరిశ్రమకు ఇచ్చిన భూములు తిరిగి ఇప్పించేస్తానని ఆనాడు చెప్పాడన్నారు. కియా, దాని అనుబంధ పరిశ్రమల వల్ల లక్షలాది మందికి ఉపాధి లభ్యమవుతోందన్నారు. జీఎస్టీ, పన్నుల రూపంలో రాష్ట్రానికి ఆదాయం వస్తోందన్నారు. కియా పరిశ్రమ వల్ల జగన్, ఆయన బ్యాచ్ ఎక్కువగా లబ్ధిపొందింది అని అన్నారు.

**ఇదేనా ఆహా... ఓహో అంటే..?**

అంతకుముందు కూటమి నాయకులతో కలిసి పెనుకొండలోని పునాదుల దశలోనే నిలిచిపోయిన మెడికల్ కాలేజీని మంత్రి సవిత పరిశీలించారు. అక్కడికి వచ్చిన మీడియా కూడా మెడికల్ కాలేజీ దుస్థితిని చూపించారు. తన సొంత నీలి మీడియాలో మెడికల్ కాలేజీలను నిర్మించానంటూ కథనాలు రాయించుకోవడంపై జగన్ ను విమర్శించారు. ఇదేనా ఆహా... ఓహో....? అంటూ ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రిగా సీఎం చంద్రబాబునాయుడు 27 మెడికల్ కాలేజీలు నిర్మించారన్నారు. టీడీపీ ప్రభుత్వాల హయాంలోనే రాష్ట్రంలో వైద్య విద్య అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రంలో 10 మెడికల్ కాలేజీలను నిర్మించి తీరుతామని మంత్రి సవిత స్పష్టంచేశారు.

**'సూపర్ సిక్స్- సూపర్ హిట్' మెగా హిట్**

అనంతపురంలో కూటమి ప్రభుత్వం నిర్వహించిన సూపర్ సిక్స్- సూపర్ హిట్ విజయోత్సవ సభ మెగా హిటయ్యిందని మంత్రి సవిత ఆనందం వ్యక్తంచేశారు. ఉమ్మడి అనంతపురం జిల్లా నుంచి భారీ సంఖ్యలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తరలొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సూపర్ హిట్ సభ అట్టర్ ఫ్లాప్

- హామీల అమలుపై సిగ్గులేకుండా పచ్చి అబద్దాలు
- విజయోత్సవ సభ పేరుతో చంద్రబాబు ఆత్మవంచన
- మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11:** రాయలసీమ ద్రోహి సీఎం చంద్రబాబు అని అనంతపురంలో నిర్వహించిన సూపర్ సిక్స్ సూపర్ హిట్ సభ అట్టర్ ఫ్లాప్ అయిందని ప్రజల్ని ఎక్కువ రోజులు మోసగించలేరని ఈ సభ ద్వారా మరోసారి నిరూపతమైందని జనం లేక సభ అట్టర్ ప్లాప్ కావడంతో తెలుగుదేశం శ్రేణుల్లో నిరుత్సాహం నేలకొని ఉందని అనంతపురం జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు అనంత వెంకట్రాంరెడ్డి అన్నారు. వైయస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ ఎంపి, అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డిసూపర్ సిక్స్‌లో ఒక్క హామీని కూడా పూర్తిగా అమలు చేయలేదు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటుపరం చేస్తున్న ఘనడు కొత్త పెన్షన్లు ఇవ్వకుండా... ఉన్నవి కూడా తొలగిస్తున్న దుర్మార్గుడు. రాయలసీమ సాగునీటి అవసరాలను పట్టించుకోని మోసగాడు ఆత్మస్తుతి - పరనిందతో గొప్పగా సభను నిర్వహించుకున్నారు. :మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. పదిహేను నెలల్లో ప్రజలను మోసం చేయడంలో కూటమి ప్రభుత్వం సూపర్ హిట్ అయ్యిందని వైయస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎంపీ అనంత వెంకటరామిరెడ్డి మండిపడ్డారు. అనంతపురం జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ - సూపర్ హిట్ అంటూ నిర్వహించిన విజయోత్సవ సభలో ఆత్మస్తుతి - పరనింద తప్ప మరొకటి ఉందా అని ప్రశ్నించారు. ఈ సభ ద్వారా పచ్చి అబద్దాలను మాట్లాడుతూ, తన మాటలకు చప్పట్లు కొట్టాలంటూ ప్రజలను పదేపదే వేడుకున్న సీఎంగా చంద్రబాబు చరిత్రలో నిలిచిపోతారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...

**రాయలసీమ ప్రాజెక్ట్‌లను నిర్లక్ష్యం చేశారు**

హంద్రీనీవా, గాలేరు నగరికి పునాదులు వేసి, గంప మట్టి కూడా తీయకుండా చంద్రబాబు నిర్లక్ష్యం చేశాడు. స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి సీఎం అయిన తరువాత కానీ ఈ ప్రాజెక్ట్ లకు మోక్షం రాలేదు. ఆనాడు 40 టీఎంసీల హంద్రీనావా ప్రాజెక్ట్‌ను చంద్రబాబు సీఎంగా అయిదు టీఎంసీలకు కుదించిన విషయం వాస్తవం కాదా? తరువాత దానిని మళ్ళీ నలభై టీఎంసీలకు తీసుకువచ్చి, పనులను శరవేగంతో చేయించి నీటిని విడుదల చేయించిన మహనీయుడు స్వర్గీయ వైయస్ఆర్. ఈ రెండు ప్రాజెక్ట్‌లను తానే పూర్తి చేసేందుకు కృషి చేసినట్లు తన ఖాతాలో వేసుకునేందుకు చంద్రబాబు ప్రయత్నించడం దారుణం. 2004 కంటే ముందు రెండుసార్లు గాలేరి-నగరికి చంద్రబాబు పునాదులు వేశారు. కానీ పనులను ముందుకు తీసుకువెళ్ళడంలో పూర్తిగా నిర్లక్ష్యంతో వ్యవహరించారు. వైయస్ఆర్ వల్లే ఈ ప్రాజెక్ట్‌లు పూర్తి అవ్వడం వల్ల నేడు గొల్లపల్లి రిజర్వాయర్ వచ్చింది. దీనివల్లే అనంతపురంలో కియా పరిశ్రమ రావడానికి అవకాశం ఏర్పడింది.

జిల్లా సమస్యలపై నోరు మెదపని కూటమి ప్రజాప్రతినిధులు ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు ఉత్సవ విగ్రహాల మాదిరిగా నిలిచి, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, మోదీలను పొగడటానికే పరిమితం అయ్యారు. ఈ జిల్లాకు చెందిన సమస్యలపై కనీసం ప్రస్తావించలేదు. వైయస్ జగన్ సీఎంగా ఉన్నప్పుడు కుప్పంకు కృష్ణాజలాలను తీసుకువెళ్ళారు.

**- రాష్ట్ర ప్రయోజనాలు పట్టని ప్రభుత్వమిది**

విశాఖపట్నం స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకునేందుకు కేంద్రంపై ఒత్తిడి తెస్తాం, ప్రధాని మోదీతో మాట్లాడి హామీని పొందుతామని ఎందుకు ఈ సభ సాక్షిగా చెప్పలేకపోయారు? సోషల్ మీడియాలో మహిళలను గురించి ఎవరైనా అభ్యంతరకరంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చంద్రబాబు మాట్లాడారు. నందమూరి హరికృష్ణ భార్య గురించి మీ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కించపరుస్తూ మాట్లాడితే ఆయనపై ఏం చర్యలు తీసుకున్నారు?

# సూపర్ సిక్స్ సభ సక్సెస్ ను వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారు

- వైసీపీకి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్
- సభ సక్సెస్ పై అధ్యక్షుడు పల్లా, ఎమ్మెల్యే విష్ణుకుమార్ రాజుతో కలసి సంబరాలు





**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11:** అనంతపురంలో జరిగిన సూపర్ సిక్స్ - సూపర్ హిట్ సభకు సక్సెస్ కావటాన్ని వైసీపీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారన అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సభ విజయవంతమైన నేపథ్యంలో ఆయన పార్టీ నాయకులతో కలసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, విశాఖ ఉత్తరం శాసనసభ్యులు విష్ణుకుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ సూపర్ సిక్స్ సభకు తాము అనుకున్న దానికన్నా ఎక్కువగా జనం వచ్చారన్నారు. ఈ సభను ఇంత విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గడిచిన ఎన్నికల్లో 14 స్థానాలకు 14 స్థానాలు గెలిచామని అప్పుడు ఎన్నికల్లో సత్తా చాటి ఇప్పుడు ఇచ్చిన హామీలు నెరవేర్చి జిల్లాలో తెలుగుదేశం బలం ఎలా ఉందో చూపించామన్నారు. ఈ సభ విజయవంతం అవడం జీర్ణించుకోలేక.. బలవంతంగా జనాన్ని తరలించామని వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఖాళీ కుర్చీలు కనిపిస్తున్నాయని అంటున్న నాయకులు ఒక్కసారి సభ ప్రాంగణం వద్దకు వచ్చి ఉంటే జనం ఏ విధంగా వచ్చారన్నది కనిపించేదన్నారు. వాస్తవంగా ఈ సభలో జనం పట్టక రోడ్లపై వేల సంఖ్యలో ఉన్నారన్నారు. కొన్ని చోట్ల ట్రాఫిక్ జామ్ అయ్యి జనం రాలేకపోయారన్నారు. మా సభ గురించి మాట్లాడే ముందు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలని వైసీపీ నాయకులకు కౌంటర్ ఇచ్చారు. ఈ సభకు జనం తరలి రాకుండా చేసిన కుట్రలు పని చేయలేదన్నారు. ఈ సభ వేదికగా మరోసారి ముఖ్యమంత్రి చంద్రబాబు జిల్లాపై ప్రేమను చాటుకున్నారని.. జిల్లా అభివృద్ధికి ఒక బ్లూప్రింట్ రెడీ చేసామని చెప్పారన్నారు. ఇందుకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## తిరుపతిలో శ్రీమతి నిర్మలా సీతారామన్ గారికి ఘన స్వాగతం పలికిన రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్





**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 11:** మూడు రోజుల తిరుమల, తిరుపతి పర్యటన నిమిత్తం బుధవారం తిరుపతి జిల్లా రేణిగుంట విమానాశ్రయానికి వచ్చిన కేంద్ర ఆర్థిక శాఖ మంత్రివర్యులు శ్రీమతి నిర్మలా సీతారామన్ ని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు పయ్యావుల కేశవ్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, టి.టి.డి బోర్డు మెంబెర్ భానుప్రకాష్, శ్రీకాళహస్తి, సూళ్లూరుపేట రెవిన్యూ డివిజనల్ అధికారులు భానుప్రకాశ్ రెడ్డి, కిరణ్మయి, డిఎస్పి తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా శివశంకర్ నాయక్ ఎంపిక



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11:** అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం నియోజకవర్గానికి చెందిన శివకుమార్ నాయక్ ను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియమించినట్లు ఈరోజు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి గారు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా శివకుమార్ నాయక్ మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన మా గురువు సాకే శైలజనాథ్ మాజీ మంత్రివర్యులు, అనంత వెంకట్రాంమి రెడ్డి గారికి తలారి రంగయ్య గారికి రుణపడి ఉంటాను అని రాష్ట్రంలోని గిరిజనులకు జరుగుతున్న అన్యాయలపై వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పక్షాన అండగా నిలబడి వారి తరఫున పోరాటాలు కొనసాగిస్తానని ఆయన తెలిపారు

## రాష్ట్ర వై ఎస్ ఆర్ సి పి ఎస్ టి సెల్ జాయింట్ సెక్రటరీ గా దేవరకొండ రమేష్




**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11:** ధర్మవరం నియోజకవర్గం లో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీకి నేను చేసిన సేవలను గుర్తించి "శ్రీ కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గారి ఆదేశాలమేరకు , " వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత "శ్రీ . వై యస్ . జగన్మోహన్ రెడ్డి గారు" వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ - స్టేట్ - యస్ టి సెల్ జాయింట్ సెక్రటరీ గా దేవరకొండ రమేష్ కు పదవిని కేటాయించినందుకు ప్రత్యేకమైన ధన్యవాదములు తెలియచేస్తున్నాను. వర్ధిల్లాలి "శ్రీ కేతిరెడ్డి గారి నాయకత్వం" వర్ధిల్లాలి వర్ధిల్లాలి. జిందాబాద్ జిందాబాద్ "వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ" జిందాబాద్ జిందాబాద్. "జై జగనన్న జై జై జగనన్న". అంటూ అభిమానులు నినాదాలు చేశారు

## ఐటీ విభాగం కార్యదర్శి సునీల్ రెడ్డికి అభినందనలు



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 11:** వైసిపి రాష్ట్ర అనుబంధ ఐటీ విభాగం రాష్ట్ర కార్యదర్శి గా చింతా సునీల్ రెడ్డి ని నియమిస్తూ పార్టీ కేంద్ర కార్యాలయం ఉత్తర్వులు జారీచేసింది. అనపర్తి మండలం రామవరం కు చెందిన చింతా సూర్యనారాయణ రెడ్డి అలియాస్ సునీల్ రెడ్డి గతంలో అనపర్తి నియోజకవర్గ పార్టీ ఐటి విభాగం అధ్యక్షునిగా పనిచేశారు.కాగా ఐటీ విభాగ రాష్ట్ర కార్యదర్శిగా నియమితులైన సునీల్ రెడ్డికి అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైసిపి నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. సునీల్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన వారిలో అనపర్తి మండల పార్టీ కన్వీనర్ సత్తి రామకృష్ణారెడ్డి (రాంబాబు), నల్లమిల్లి మురళీమోహన్ బాల కృష్ణారెడ్డి, సబ్బెళ్ళ కృష్ణారెడ్డి, ఉప సర్పంచ్ సత్తి సూరారెడ్డి(పొలమూరు)ఇంకా పలువురు ప్రజాప్రతినిధులు వైసీపీ నేతలు,కార్యకర్తలు ఉన్నారు.

## సెప్టెంబర్ 16న బెంగళూరు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ



**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 11:** బెంగుళూరులోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సెప్టెంబర్ 17 నుండి 19వ తేదీ వరకు జరుగనున్న పవిత్రోత్సవాలకు 16వ తేదీ మంగళవారం సాయంత్రం శాస్త్రోక్తంగా అంకురార్పణ జరుగనుంది. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్ల గానీ తెలియక జరిగే దోషాల వల్ల ఆలయ పవిత్రతకు ఎలాంటి లోపం రానీయకుండా నివారించేందుకు ప్రతి ఏడాదీ మూడు రోజుల పాటు పవిత్రోత్సవాలు నిర్వహిస్తుంటారు. పవిత్రోత్సవాల సందర్భంగా సెప్టెంబర్ 17వ తేదీ బుధవారం ఉదయం 8.30 గం.ల యాగశాలలో వైదిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం 10.30 గం.ల నుండి 11.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 06.30 గం.లకు పవిత్ర ప్రతిష్ట చేపడుతారు. సెప్టెంబర్ 18వ తేదీన ఉదయం స్నపన తిరుమంజనం, తదుపరి పవిత్ర సమర్పణ, కుంభ ప్రదక్షిణ, ఆచార్య బహుమానం, ఆశీర్వచనం తదితర వైదిక కార్యక్రమాలతో పవిత్రోత్సవాలు ముగియనున్నాయి. గృహస్తులు(ఇద్దరు) రూ.1,000/- టికెట్ కొనుగోలు చేసి ఈ పవిత్రోత్సవాల ఆర్జితసేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరియం, ఒక రవికె, ఒక లడ్డూ, వడ, ఒక పవిత్రం బహుమానంగా అందజేస్తారు. పవిత్రోత్సవాల కారణంగా సెప్టెంబరు 19న అభిషేకం (ఏకాంతం), సెప్టెంబరు 20న కల్యాణోత్సవం ఆర్జిత సేవలను టిటిడి రద్దు చేసింది.

# చంద్రన్న పాలన పై జనంలో నమ్మకం

- సూపర్ సిక్స్ సభ సక్సెస్ పై ఎమ్మెల్యే పరిటాల సునీత
- వైసీపీ నాయకుల ప్రచారంపై మండిపడ్డ ఎమ్మెల్యే సునీత
- ప్రకాష్ రెడ్డి నీకు చంద్రబాబు గురించి మాట్లాడే స్థాయి లేదు
- జిల్లాపై వరాలు కురిపించినందుకు సీఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11:** రాష్ట్ర చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతుందని సూపర్ సిక్స్ సూపర్ హిట్ పథకాలు జనంకి నేరుగా అందడంతో చంద్రన్న పై నమ్మకంతో భారీగా జనం తరలివచ్చారని రాప్తాడు శాసనసభ్యురాలు పరిటాల సునీత అన్నారు. ప్రజల్ని బెదిరించడం.. భయపెట్టి సభలకు తరలించుకోవడం వైసీపీ నాయకులకు తెలిసిన విద్య అని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో ఆమె టీడీపీ నాయకులతో కలిసి సూపర్ సిక్స్ సభ విజయవంతం గురించి మీడియాతో మాట్లాడారు. రాప్తాడు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున ఈ సభకు తరలి రావడంపై ఆమె హర్షం వ్యక్తం చేశారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు వారం రోజుల పాటు శ్రమించి.. ఈ సభను విజయవంతం చేశారన్నారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి జనం తరలిరావడంతో మా పార్టీలో కూడా ఒక ఆనందం కనిపిస్తోందన్నారు. సభలో పరిటాల శ్రీరామ్ చొరవతో లక్షన్నర మందికి బిస్కెట్లు, పండ్లు, వాటర్ బాటిల్ అందజేయడాన్ని ఆమె అభినందించారు. సుమారు 3లక్షల మందికి పైగా జనం సభకు వచ్చి తమ ప్రభుత్వం చేస్తున్న మంచి పనులకు మద్దతు పలికారన్నారు. ఇది సూపర్ సిక్స్ పై కనిపించిన ఆనందం మాత్రమే కాదని.. తమ ప్రభుత్వం రాష్ట్రంలో చేస్తున్న అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ మద్దతు తెలియజేయడమన్నారు. సభ ఇంత సక్సెస్ అయితే గ్రామాల్లో బెదిరించి సభలకు తరలించారని వైసీపీ నాయకులు గ్లోబల్స్ ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో మీ సిద్ధం సభలకు జనాన్ని ఏ విధంగా తరలించారో ప్రజలందరికీ తెలుసునన్నారు. ఎన్నికల కోసం జనాన్ని ఇబ్బంది పెట్టి, పథకాలు రావని బెదిరించి ఆ రోజు సభలు చేసుకున్నారన్నారు. ఈ రోజు ఎన్నికలు లేవు.. అయినా తాము బాధ్యతగా ఇచ్చిన హామీలను నెరవేర్చామని చెప్పేందుకే ఈ సభ నిర్వహించామన్నారు. ఇప్పటికే సూపర్ సిక్స్ పథకాలు అందుకుంటున్న జనం.. తాము స్వచ్ఛంధంగా సభకు వస్తామని చెప్పారన్నారు. ముఖ్యంగా మహిళలు భారీ స్థాయిలో ఈ సభకు వచ్చి.. తమ సంతోషాన్ని పంచుకున్నారన్నారు. సభ జరుగుతున్నంత సేపు మహిళల్లో చెప్పలేని ఉత్సాహం కనిపించిందన్నారు. ఇదే వేదిక మీద ఆటో డ్రైవర్లకు 15వేల ఆర్థిక సాయం ప్రకటించడంపై కూడా ఆమె హర్షం వ్యక్తం చేశారు. తోపు ప్రకాష్ రెడ్డి ముఖ్యమంత్రి చంద్రబాబు గురించి ఇష్టమొచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు జిల్లాకు ఎందుకొస్తున్నారని అడిగారని.. ఆయన బుధవారం నాటి సభలో జిల్లా పై వరాల జల్లు కురిపించారన్నారు. అత్యంత కీలకమైన పేరూరు, బీటీపీ ప్రాజెక్టులను ఈ ఏడాదిలోనే చేపడుతామని చెప్పిన విషయాన్ని ప్రస్తావించారు. ఇది జిల్లా రైతులకు చాలా సంతోషం కలిగించే అంశం అన్నారు. జిల్లా అభివృద్ధి కోసం బ్లూ ప్రింట్ రెడీ చేసామని చెప్పడంతో పాటు రాయలసీమలో నీటి సమస్య తీర్చే విధంగా ప్రాజెక్టులన్నీ చేపడుతున్నామన్నారు. మా పై విమర్శలు చేసే ముందు అసలు మీ పార్టీ ఉణికి ఎక్కడ ఉందో ఒకసారి చూసుకోవాలన్నారు. మరోసారి చంద్రబాబు గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు పవన్ కళ్యాణ్ అచ్చం నాయుడు లను బావిలో దూకమంటూ చేసిన వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. బావిలో దూకాల్సింది వారు కాదని.. నువ్వు దూకితే రాష్ట్రానికి పట్టిన దరిద్రం పోతుందన్నారు. సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంతో పాటు రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడమే తమ లక్ష్యమని ఎమ్మెల్యే సునీత అన్నారు...



# 10 వైద్య కళాశాలల పీపీపీ కేటాయింపు దుర్మార్గం

-విద్య, వైద్య రంగాల ప్రైవేటీకరణ తగదు
-విలేకరుల సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ

**అంకుశం ప్రతినిధి విజయవాడ, సెప్టెంబర్ 11:** చంద్రబాబు అధికారంలోకి వచ్చిన 15 నెలల వ్యవధిలో రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేట్‌కు అప్పగించేందుకు పెద్ద ఎత్తున ప్రయత్నాలు జరుగుతున్నాయంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ధ్వజమెత్తారు. చంద్రబాబు ప్రైవేట్ జపం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటం జరగాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. విజయవాడ దాసరిభవన్‌లో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ వివిధ అంశాలను ప్రస్తావించారు. కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ప్రైవేటీకరణ ప్రక్రియను వేగవంతం చేసినట్లే, రాష్ట్రంలో కూడా సీఎం చంద్రబాబు కూడా అదే దారిలో నడుస్తున్నారని, అన్ని రంగాలను వరుసగా ప్రైవేట్ పరం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ శక్తులకు కట్టబెట్టే నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. విద్యా, వైద్య రంగాలను పూర్తిగా ప్రైవేట్‌పరం చేయడంపై ఆందోళన వ్యక్తం చేశారు. ఒకవైపు పర్యాటక రంగానికి పెద్దపీట వేస్తున్నామని ప్రచారం చేస్తూ, మరోవైపు టూరిజంకు చెందిన ఆస్తులన్నీ ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. ప్రస్తుతం పర్యాటక రంగంలో పనిచేస్తున్న వెయ్యిమందికి పైగా ఉద్యోగులను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు. తాజాగా 10 ప్రభుత్వ వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణకు అప్పగించడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురం కళాశాలలు ఈ జాబితాలో ఉన్నాయని వివరించారు. విజయవాడ గవర్నరుపేట ఆర్టీసీ డిపోతోపాటు, విశాఖలోని ఆర్టీసీ స్థలాలను లూలూకు అప్పగించేందుకు తీసుకున్న నిర్ణయం కూడా ఇదే కోవలోదన్నారు. విద్యా, వైద్య రంగాలు పూర్తిగా ప్రైవేట్ ఆధీనంలోకి వెళ్తున్నాయనే దానికి ఈ చర్యలే నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో పాఠశాలల నుంచి ఇంటర్, ఇంజినీరింగ్, వైద్య కళాశాలలు, విశ్వవిద్యాలయాలు అన్నీ ప్రైవేట్ మయమైపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము అందరమూ ప్రభుత్వ విద్యాసంస్థల్లోనే చదివామని, ఆంధ్రా, ఎస్కేయూ, ఎస్వీయూ వంటి విశ్వవిద్యాలయాల్లో చదువుకున్నవారు డాక్టరేట్లు, ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారని గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉండేదని గుర్తుచేశారు. నేడు ఆ ప్రతిష్టాత్మక విశ్వవిద్యాలయాల స్థానాలను ప్రైవేట్ విశ్వవిద్యాలయాలు ఆక్రమించుకున్నాయని ధ్వజమెత్తారు. ప్రస్తుతం ఇంజినీరింగ్ విద్య అంటే వీఐటీ, ఎస్ఆర్ఎం, కేఎల్యూ, గీతమ్ వంటి ప్రైవేట్ విశ్వవిద్యాలయాల పేర్లే వినిపిస్తున్నాయని, ఇంటర్ విద్య అంటే నారాయణ, చైతన్య కళాశాలలే గుర్తుకొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఒకవైపు విద్యా, వైద్య రంగాలను ప్రైవేట్‌కు అప్పగిస్తూ, మరోవైపు పర్యాటక రంగంలో 10 వేల కోట్ల రూపాయల విలువైన 22 హోటళ్లు, రిసార్ట్‌లు, ఆస్తులను ప్రైవేట్‌పరం చేయడం దారుణమని అన్నారు. దీంతో 1300 మందికిపైగా ఉద్యోగుల కుటుంబాలు నడిరోడ్డున పడుతున్నాయని, ఇలాంటి జీవోలు సిగ్గుచేటని, తాము న్యాయపోరాటం చేస్తామని వెల్లడించారు. పర్యాటక హోటళ్లు ప్రైవేటీకరణ చేస్తే ప్రభుత్వం ఎందుకు? ఆ శాఖకు మంత్రి ఎందుకు? టూరిజం కార్పొరేషన్‌కు ఛైర్మన్ ఎందుకు? అని ప్రశ్నించారు. విద్యాశాఖకు నారా లోకేశ్‌ను మంత్రిగా నియమించినప్పటికీ ఫలితం లేదనీ, మొత్తం విద్యా, వైద్య రంగాలను ప్రైవేట్‌కు అప్పగించడం తగదని వ్యాఖ్యానించారు. ఇది ఒక్క పర్యాటక శాఖ ఉద్యోగుల సమస్య కాదని, రాష్ట్రానికే పట్టిన దుర్గతి అని తప్పుపట్టారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించేందుకు అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయడం దారుణమని, దీనిపై కార్మిక సంఘాల ఆధ్వర్యంలో రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు రావులపల్లి రవీంద్రనాథ్, టూరిజం డవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు సి.రామకృష్ణ, పీటీ ప్రసాద్, సీపీఎం నాయకులు వి.కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.



## చెరువులన్నిటిలో నీటిని నింపేలా చర్యలు తీసుకోవాలి.

- జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్-





**అంకుశం ప్రతినిధి పుట్టపర్తి- సెప్టెంబరు, 11:-** జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటితో నింపేలా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ అధికారులను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాలో ఉన్న చెరువులపై ఇరిగేషన్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పిఎస్ చేతన్ మాట్లాడుతూ చిన్న నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షిస్తూ జిల్లాలో 15 చెరువులు పూర్తి నీటి సామర్థ్యంతో ఉన్నాయని అన్నారు. 75% సామర్థ్యంతో 17 చెరువులు ఉన్నాయని, 50 శాతం సామర్థ్యంతో 55 చెరువులు ఉన్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న నీటిపారుదల శాఖ ఎస్ ఈ విశ్వనాథరెడ్డి, ఈ ఈలు గురుమూర్తి, సురేందర్, జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి విజయేంద్ర ప్రసాద్, గ్రౌండ్ వాటర్ డిడి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బివి వెంకటరాముడు పుట్టినరోజు వేడుకలు

- కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధ్యక్షుడు పల్లా, ఉమ్మడి జిల్లా ఎంపీలు, ఎమ్మెల్యేలు, కూటమి నాయకులు
- కృతజ్ఞతలు తెలిపిన బివి వెంకటరాముడు



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 11:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బివి వెంకటరాముడు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు బివి వెంకటరాముడుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతపురం నగరంలోని మాసినేని గ్రాండ్ నందు ఎమ్మెల్యేలు కాలువ శ్రీనివాసులు, దగ్గుపాటి ప్రసాద్, ఎమ్మెస్ రాజు, బండారు శ్రావణి శ్రీ, ఎంపీలు బికే పార్థసారథి, అంబికా లక్ష్మీనారాయణ, ఉమ్మడి టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అంజనప్ప కూటమి నాయకులు, పాత్రికేయుల సమక్షంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో, పార్టీ కార్యక్రమాలలో బీవీ వెంకటరాముడు చురుగ్గా పాల్గొన్నారని నాయకులు తెలిపారు. సూపర్ సిక్స్ - సూపర్ హిట్ కార్యక్రమాలతో పాటు రాష్ట్రంలో టిడిపి కార్యక్రమాలలో అహనిషాలు పాటుపడుతూ పార్టీ కోసం కష్టపడుతున్నారన్నారు. టిడిపి జిల్లా కార్యాలయంలో కూడా నాయకులు కార్యకర్తలు బివికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టినరోజు సందర్భంగా ప్రత్యక్షంగా, కాల్ చేసి శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ బీవీ వెంకట్ రాముడు కృతజ్ఞతలు తెలియజేశారు.

## అనాధ ఆశ్రమంలో అన్నదానం !



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 11:** ధర్మవరం మండలం గొట్లూరు గ్రామం వెంకటరామి రెడ్డి ఉమాదేవి దంపతులు గురువారం గొట్లూరు అనాధ ఆశ్రమంలో అన్నదానం చేశారు. కర్నూలు ఇంజినీర్ శ్రీ నివాసరెడ్డి శ్రీ మతి హరిత దంపతుల మ్యారేజ్ డే మరియు పురుషోత్తం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈ అన్నదానం అనాధ ఆశ్రమం లోని వృద్దులకు చేశామన్నారు. ఈ కార్యక్రమం లో శ్రీ మతి శృతి తదితరులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## అటవీ అమర వీరులకు నివాళులు



**.పోరుమామిళ్ల, సెప్టెంబర్ 11 (అంకుశం పత్రిక):** ఫారెస్ట్ రేంజ్ అధికారి రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో జాతీయ అటవీ అమరవీరుల దినోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విధి నిర్వహణలో అసువులు బాసిన అటవీ అమరవీరుల చిత్రపటాలకు నివాళులు అర్పించి వారి త్యాగాలను స్మరించుకుంటూ మౌనం పాటించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి రఘునాథరెడ్డి మాట్లాడుతూ... విధి నిర్వహణలో ఎప్పటికప్పుడు తగిన జాగ్రత్తలు తీసుకుంటూ అటవీ సంపదను కాపాడవలసిన బాధ్యత మన అందరి మీద ఉందన్నారు. క్లిష్ట సమయాల్లో కుటుంబాలను గుర్తుచేసుకొని తగిన సమయంలో సమాచారాన్ని పై అధికారులకు చేరవేసి స్మగ్లర్ల నుంచి మన ప్రాణాలను రక్షించుకోవలసిన బాధ్యత మన మీదే ఉంది అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, సెక్షన్ అధికారులు రమణ, రమణయ్య, డాగ్ స్క్వాడ్ హాసన్ భాష, బీట్ అధికారులు, స్ట్రైకింగ్ ఫోర్స్ తదితరులు పాల్గొన్నారు.

## దేవీ శరన్నవరాత్రి మహోత్సవాలకు ఎంపి కేశినేని శివనాథ్ కు ఆహ్వానం

- ఆహ్వాన పత్రిక అందించిన దుర్గగుడి ఈవో, ప్రధాన అర్చకులు





**అంకుశం ప్రతినిధి విజయవాడ సెప్టెంబర్ 11:** విజయవాడ నగరంలో ఇంద్రకీలాద్రి పై కొలువుదీరిన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల సన్నిధిలో సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 తేదీవరకు జరగబోయే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలకు విచ్చేయాలని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ ను ఇంద్రకీలాద్రి ఆలయ ఈవో శీనా నాయక్ ఆహ్వానించారు. గురువారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం, ఎన్టీఆర్ భవన్ లో ఎంపి కేశినేని శివనాథ్ కు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామిఆలయ ఈవో శీనా నాయక్ , ప్రధాన అర్చకులు ఎల్.దుర్గా ప్రసాద్, వేద పండితులు శ్రీధర్ ఆహ్వానపత్రిక అందించారు. వేద పండితులు ఎంపి కేశినేని శివనాథ్ కి వేద ఆశీర్వచనం చేయటంతో పాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు, శేష వస్త్రం అందజేశారు. ఆ తర్వాత ఇంద్రకీలాద్రి పై జరుగుతున్న శరన్నవరాత్రి మహోత్సవ ఏర్పాట్ల గురించి ఎంపి కేశినేని శివనాథ్ అడిగి తెలుసుకున్నారు.

## టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను పరిశీలించిన టిటిడి ఈవో అనిల్ కుమార్

- అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేసిన అనిల్ కుమార్ సింఘాల్





**అంకుశం న్యూస్ తిరుపతి సెప్టెంబర్ 11:** తిరుపతి టిటిడి పరిపాలనా భవనంలోని పలు శాఖలను ఈవో అనిల్ కుమార్ సింఘాల్ గురువారం ఉదయం సందర్శించారు. మొదటగా అకౌంట్స్, అన్నదానం, బోర్డు సెల్, ఐ.టి, సోషల్ మీడియా, ఇంజనీరింగ్, ఎడ్యుకేషన్, ప్రజా సంబంధాల కార్యాలయం, ఎస్టేట్ కార్యాలయాలను సందర్శించి సదరు అధికారులు, సిబ్బందితో మాట్లాడారు. ఈ సందర్భంగా టిటిడి ఈవోకు అధికారులు, సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ, ఉద్యోగులు నూతన సాంకేతికతను మరింతగా అందిపుచ్చుకుని వేగవంతంగా సేవలు అందించాలని సూచించారు. అంతకుముందు ఈవో ఛాంబర్ లో శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయం, శ్రీ గోవిందరాజ స్వామి వారి ఆలయం, శ్రీకోదండరామ స్వామి ఆలయం, శ్రీ కపిలేశ్వర స్వామి ఆలయం నుండి వచ్చిన వేద పండితులు అనిల్ కుమార్ సింఘాల్ కు వేదాశీర్వచనం చేశారు. ముందుగా టిటిడి పరిపాలనా భవనానికి టిటిడి ఈవో చేరుకోగానే, పలువురు ఉన్నతాధికారులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు, సిబ్బంది స్వాగతం పలికారు. టిటిడి ఈవో వెంట ఎఫ్ఏ అండ్ సిఏవో ఓ. బాలాజీ, అదనపు ఎఫ్ఏసిఏవో రవిప్రసాద్, చీఫ్ ఇంజనీర్ టి.వి. సత్యనారాయణ తదితరులు ఉన్నారు.